యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**కామారెడ్డి శాఖ (02151)**
**H.No.1-10-66&67, సిరిసిల్ల రోడ్,**
**కామారెడ్డి-503111**

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

తేది: 18-10-2023
ప్రదేశం: కామారెడ్డి

**దిగువ వారికి: అప్లికెంట్: శ్రీమతి గౌసియా బేగం,** భర్త. ఉస్మాన్, డోర్ నం. 5-8-222, అశోక్ నగర్, విజయ బ్యాంక్ దగ్గర, కామారెడ్డి, తెలంగాణ-503111. మొబైల్- 9397333111,
**కో-అప్లికెంట్: శ్రీ మహమ్మద్ ఇర్ఫాన్,** తండ్రి ఉస్మాన్, డి.నం. 5-8-222, చర్చ్ రోడ్, విజయ బ్యాంక్ దగ్గర, కామారెడ్డి, తెలంగాణ - 503111. మొబైల్: 8008468786.
**కో-అబ్లిగెంట్: శ్రీ మహమ్మద్ జాహేద్,** తండ్రి. మహమ్మద్ లతీఫ్, ఇ.నం. 1-3-158, ఉస్మాన్‌పురా, కామారెడ్డి, తెలంగాణ - 503111. మొబైల్- 9951700070
సర్/మేడమ్,
**విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్షన్ నోటీసు-మా నుండి మీరు వినియోగించుకున్న రుణ సదుపాయాలకు సంబంధించి-NPAగా వర్గీకరించబడింది.**
మీ ఖాతా 021530100056051 బకాయిలు/వాయిదాలు/వడ్డీ తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున 12.10.2023 నాటికి NPA ఖాతాగా వర్గీకరించబడిందని మీకు తెలియజేయడమైనది. దిగువ చూపిన ప్రకారం మీ ఖాతా/ ఖాతాలలో బకాయి మొత్తం **రూ. 12,90,549.31/- (పన్నెండు లక్షల తొంబై వేల ఐదు వందల నలభై తొమ్మిది రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే)**

| A/c. No. & స్వభావం | పరిమితి (రూ.లో) | బకాయి మొత్తం (రూ.లో) |
|---|---|---|
| 021530100056051 &ABPTL | 15,00,000.00 | 12,90,549.31/- |

**పూర్తి బకాయి మొత్తం: రూ. 12,90,549.31/- (పన్నెండు లక్షల తొంబై వేల ఐదు వందల నలభై తొమ్మిది రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే)**
పలుమార్లు మేము డిమాండ్ చేసినప్పటికీ మీ ఖాతాలోగల రుణ బకాయి నిమిత్తం ఏ విధమైన మొత్తాన్ని మీరు చెల్లించలేదు మరియు మీరు మీ బకాయిలను చెల్లించలేదు.
ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం నెలవారీ వాయిదాలతో సాలీనా 11.20% రేట్ వంతున వడ్డీతో పాటుగా **రూ. 12,90,549.31/- (పన్నెండు లక్షల తొంబై వేల ఐదు వందల నలభై తొమ్మిది రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే)**ల మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడం జరిగింది. విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని వినియోగించడం ద్వారా బ్యాంక్ పేరున మీ ద్వారా కల్పించబడిన దిగువ తెలిపిన సెక్యూరిటీల అమలుకు మేము కట్టుబడి ఉన్నాము.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:**
రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, కామారెడ్డి, ZP & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, M.C & M.P. కామారెడ్డి పరిధిలో కామారెడ్డి టౌన్ & జిల్లా వద్ద అశోక్ నగర్ కాలనీ, విజయ బ్యాంక్ దగ్గర, బ్లాక్ నం. 8, వార్డ్ నం.5లో గల కవర్ చేయబడిన 2700.00 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో విస్తీర్ణం ఉత్తరం నుండి దక్షిణం: 90.0 అడుగులు మరియు తూర్పు నుండి పడమర: 30.0 అడుగులు మరియు మొత్తం విస్తీర్ణం 2700.00 చ.అడుగులు, సైట్ విస్తీర్ణం 300.00 చ.గజాలు/ 249.0 చ.మీటర్లు, L.P.No. 385/75 ప్రకారం సర్వే నం. 824లో గల ఖాళీ ప్లాట్ పై నిర్మించిన ఇం.నం. 5-8-222 కలిగిన RCC రూఫ్డ్ నివాస ఇల్లు. **సరిహద్దులు:** ఉత్తరం: 40.0 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: సాయిలు మరియు రాజు ప్లాట్, ఉత్తరం: బాలయ్య ఇల్లు, దక్షిణం: బెస్త మల్లేష్ ఖాళీ ప్లాట్.
1) ఒక వేళ 60 రోజుల్లోగా బకాయిలను చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు ఒక వేళ ఈ చట్టం క్రింద తన హక్కులన్నింటినీ బ్యాంక్ వినియోగించుకున్న తర్వాత కూడా సెక్యూర్డ్ ఆస్తుల యొక్క విక్రయ లావాదేవీల ద్వారా పూర్తి రుణ బకాయి వసూలు కాని యెడల, మీ నుండి మిగిలిన మొత్తం యొక్క రికవరీ కొరకు న్యాయస్థానం/డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీపై మేము తగిన విధంగా చట్టబద్ధమైన చర్యను చేపట్టడం జరుగుతుంది.
2) చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో లావాదేవీ నిర్వహించుట నుండి మీరు నిరోధించబడుతున్నారని గమనించాల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.
**సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.**

**అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

**కామారెడ్డి శాఖ (02151)**
**ఇం.నం. 1-10-66 & 67**
**సిరిసిల్ల రోడ్, కామారెడ్డి-503111**

సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు

తేది: 20-10-2023
ప్రదేశం: కామారెడ్డి

**దిగువ వారికి: అప్లికెంట్: శ్రీ నల్లోల రాజు** తండ్రి సాయిలు బుచ్చయ్య ఇం.నం. 6-10-24, హమాల్‌వాడీ, నిజామాబాద్, తెలంగాణ-503002, మొబైల్: 7989694523.
**కో-అప్లికెంట్: శ్రీమతి గైని ప్రియ అలియాస్ రూప** భర్త నల్లోల రాజు, ఇం.నం. 5-6-244, NGO's కాలనీ, కామారెడ్డి, తెలంగాణ-503111, మొబైల్: 9440659812
సర్/మేడమ్,
**విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్షన్ నోటీసు-మా నుండి మీరు వినియోగించుకున్న రుణ సదుపాయాలకు సంబంధించి-NPAగా వర్గీకరించబడింది.**
మీ ఖాతా 021516650000020 బకాయిలు/వాయిదాలు/వడ్డీ తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున 03.10.2023 నాటికి NPA ఖాతాగా వర్గీకరించబడిందని మీకు తెలియజేయడమైనది. దిగువ చూపిన ప్రకారం మీ ఖాతా/ ఖాతాలలో బకాయి మొత్తం **రూ. 21,28,872/- (ఇరవై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే)**

| ఖాతా నం. & పరిమితుల స్వభావం | పరిమితి (రూ.లో) | 03-10-2023 నాటికి R/L బ్యాలన్స్ | బకాయి మొత్తం (రూ.లో) |
|---|---|---|---|
| 021516650000020 &HI001 | రూ.20,90,000.00 | రూ.20,78,206/- | రూ.21,28,872/- |

**పూర్తి బకాయి మొత్తం: రూ. 21,28,872/- (ఇరవై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే)**
పలుమార్లు మేము డిమాండ్ చేసినప్పటికీ మీ ఖాతాలోగల రుణ బకాయి నిమిత్తం ఏ విధమైన మొత్తాన్ని మీరు చెల్లించలేదు మరియు మీరు మీ బకాయిలను చెల్లించలేదు.
ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం నెలవారీ వాయిదాలతో సాలీనా 9.35% రేట్ వంతున వడ్డీతో పాటుగా **రూ. 21,28,872/- (ఇరవై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే)**ల మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడం జరిగింది. విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని వినియోగించడం ద్వారా బ్యాంక్ పేరున మీ ద్వారా కల్పించబడిన దిగువ తెలిపిన సెక్యూరిటీల అమలుకు మేము కట్టుబడి ఉన్నాము.
**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** M.C., M.P మరియు Z.P & రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కామారెడ్డి & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ పరిధిలో కామారెడ్డి టౌన్, మండలం & జిల్లా, దేవన్‌పల్లి వద్దగల కవర్ అయిన ప్లింత్ ఏరియా 745.4 చ.అడుగులు మరియు విస్తీర్ణం ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 50'.0'' అడుగులు మరియు తూర్పు నుండి పడమర: 20'.1 1/2'' అడుగులు, మొత్తం విస్తీర్ణం 1006.25 చ.అడుగులు (111.80 చ.గజాలు), 93.48 చ.మీటర్లకు సమానం, G.PL.P No. 3/86 ప్రకారం సర్వే నం. 212/2Aలోగల ఖాళీ ప్లాట్ నం. 12 యొక్క తూర్పు సగం పోర్షన్‌పై నిర్మించిన కొత్త సెమీ ఫినిష్డ్ RCC రూఫ్డ్ ఇల్లు మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: M.A. రఫీక్ యొక్క ఖాళీ ప్లాట్, దక్షిణం: 30 అ.వెడల్పు రోడ్, ఉత్తరం: పొరుగువారి ఖాళీ ప్లాట్, దక్షిణం: ఖాళీ ప్లాట్ నం. 12 యొక్క మిగిలిన పడమర సగం పోర్షన్.
1) ఒక వేళ 60 రోజుల్లోగా బకాయిలను చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు ఒక వేళ ఈ చట్టం క్రింద తన హక్కులన్నింటినీ బ్యాంక్ వినియోగించుకున్న తర్వాత కూడా సెక్యూర్డ్ ఆస్తుల యొక్క విక్రయ లావాదేవీల ద్వారా పూర్తి రుణ బకాయి వసూలు కాని యెడల, మీ నుండి మిగిలిన మొత్తం యొక్క రికవరీ కొరకు న్యాయస్థానం/డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీపై మేము తగిన విధంగా చట్టబద్ధమైన చర్యను చేపట్టడం జరుగుతుంది.
2) చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో లావాదేవీ నిర్వహించుట నుండి మీరు నిరోధించబడుతున్నారని గమనించాల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

**సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


మోడెగామలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ హిమబిందు

సదాశివనగర్/ నిజాంసాగర్/ పిట్లం, అక్టోబర్ 27: సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి విండో పరిధిలో ఉన్న మోడెగామ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ హిమబిందు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులకు అమ్మి మోసపోవొద్దని సూచించారు. విక్రయించిన ధాన్యం డబ్బులు వారం రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో విండో సీఈవో దేవేందర్‌రావు, ఏఈవో హారిక, విండో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట సొసైటీ పరిధిలో ఉన్న పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ బాధ్యులు ప్రారంభించారు. గోర్గల్, మాగి, నర్సింగ్‌రావ్‌పల్లి, ఆరేడు, వెల్గనూర్ గ్రామాల్లో సొసైటీ సీఈవో సంగమేశ్వర్ గౌడ్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది నర్సింహులు, రైతులు పాల్గొన్నారు.

పిట్లం మండలంలోని తిమ్మానగర్, మార్దండ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విండో సీఈవో అశోక్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈవో ప్రదీప్, సహకార సంఘం సిబ్బంది బాగారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ సత్యనారాయణగౌడ్, రైతులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వర ఆలయంలో ఎమ్మెల్యే జాజాల పూజలు


ఆలయంలో పూజ చేస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

నిజాంసాగర్, అక్టోబర్ 27: బీఆర్ఎస్ ఎల్లారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి సురేందర్ నిజాంసాగర్‌లోని చంద్రమౌళీశ్వర ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుడు సంజీవ్‌రావు.. ఎమ్మెల్యే సురేందర్‌తో పూజలు చేయించి ఆశీర్వదించారు. గత ఎన్నికల్లో కూడా సురేందర్ ఈ ఆలయాన్ని దర్శించుకున్నారని వేద పండితుడు తెలిపారు. వేద పండితుడు సంజీవ్‌రావును ఎమ్మెల్యే సురేందర్ సన్మానించారు. ఎమ్మెల్యే వెంట ఎల్లారెడ్డి బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ, బీఆర్ఎస్ నాగిరెడ్డిపేట మండల సీనియర్ నాయకుడు ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## తారురోడ్డు పరిశీలన

ఎల్లారెడ్డి, అక్టోబర్ 27: నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గేటు వద్ద రోడ్డును కేంద్ర అటవీశాఖ అధికారి కైలాస్ భీంరావు శుక్రవారం పరిశీలించారు. పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి తాండూర్ గ్రామానికి వెళ్లే రోడ్డుకు 2017లో మంజూరు లభించింది. కాగా అటవీశాఖ అధికారులు అనుమతి లేదని అడ్డుకున్నారు. దీంతో ఆర్అండ్‌బీ అధికారులు రోడ్డు వేసేందుకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవడంతో ఐఎఫ్ఎస్ అధికారి భీంరావు పరిశీలించి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడారు. ఆయన వెంట డీఎఫ్‌వో వికాస్, స్థానిక రేంజ్ అధికారి వాసుదేవ్, ఆర్అండ్‌బీ ఈఈ రవి శంకర్, డీఈఈ మోహన్, ఏఈ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు

రామారెడ్డి, అక్టోబర్ 27: మండలంలోని గోకుల్ తండాలో ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం దాడులు చేశారు. అనుమతి లేకుండా కల్లు విక్రయిస్తున్న మంగ్యా అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ తెలిపారు.

## కేంద్ర బలగాల కవాతు

మద్నూర్, అక్టోబర్27: మండలకేంద్రంలో కేంద్ర బలగాలు శుక్రవారం కవాతు నిర్వహించాయి. గ్రామంలోని ప్రధాన రహదారుల మీదుగా నిర్వహించిన ఈ కవాతులో సుమారు వంద మంది జవాన్లు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తుకు వచ్చిన కేంద్ర బలగాలు ఆయుధాలతో కవాతులో పాల్గొన్నారు. కేంద్ర బలగాలతోపాటు సీఐ కృష్ణ, మద్నూర్, బిచ్కుంద ఎస్సైలు కృష్ణారెడ్డి, మురళి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎల్లారెడ్డికి చేరుకున్న సిక్కిం పోలీసులు

ఎల్లారెడ్డి, అక్టోబర్ 27 : ఎల్లారెడ్డి నియోజక వర్గంలో జరిగే ఎన్నికల కోసం సిక్కిం రాష్ట్రం నుంచి సహస్ర సీమ బలగాలు వచ్చాయి. ఎన్నికల ప్రచారం, చెక్‌పోస్టులు, వాహనాల తనిఖీలు నిర్వహించనున్నారు. వీరికి ఎల్లారెడ్డిలోని డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో ఉన్న వసతి గృహంలో బస ఏర్పాటు చేశారు. పోచారం, దగ్గి చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించనున్నారు.

## లక్ష్య సాధనకు కష్టపడి చదవాలి

తాడ్వాయి, అక్టోబర్ 27: అనుకున్న లక్ష్యం సాధించేందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధి కృష్ణాకర్‌రావు అన్నారు. తాడ్వాయి ఉన్నత పాఠశాల హెచ్ఎం కళ్యాణి పుట్టినరోజు సందర్భంగా ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ప్రతిభ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నీలం రాజు, నర్సారెడ్డి, విక్రమ్‌రావు, శివాజీరావు, భూపతి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ

బాన్సువాడ/దోమకొండ రూరల్, అక్టోబర్ 27 : ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం, ఇతర వస్తువులను అక్రమంగా తరలించకుండా పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. బాన్సువాడలో నస్రుల్లాబాద్ మండలం అంకోల్‌కు చెందిన మణి పృథ్వీ అనే యువకుడు బీర్కూర్ చౌరస్తా నుంచి బాన్సువాడ తాడ్కోల్ చౌరస్తా వైపు కారులో వెళ్తున్నాడు. పట్టణ సీఐ మహేందర్‌రెడ్డి కారును తనిఖీ చేయగా రూ.9 లక్షల 25 వేల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న డబ్బులను ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పగించినట్లు సీఐ తెలిపారు. దోమకొండ మండలం అంచనూర్ శివారులో ఎస్సై మురళి పోలీస్ సిబ్బందితో కలిసి శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. పోలీస్ సిబ్బంది సంజీవ్, సామ్రాట్, వెంకటేశ్, కిరణ్ పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం

బీబీపేట్, అక్టోబర్ 27 : బీబీపేట్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బాలమణి అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులను టైం ప్రకారం నడిపించాలన్నారు. ఎంపీపీ బాలమణి మాట్లాడుతూ.. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు మండల అభివృద్ధి కృషి చేయాలన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, జనగామ సర్పంచ్ రాజు, యాడారం ఎంపీటీసీ రవి, అన్ని గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ కోర్సుపై సెమినార్

కామారెడ్డి, అక్టోబర్ 27 : జిల్లా కేంద్రంలోని ఆర్కే డిగ్రీ కళాశాలలో శుక్రవారం అగ్రికల్చర్ కోర్సుపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్రసింగ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కోర్సు ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్రికల్చర్ బీఎస్సీని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ మూడు సంవత్సరాల బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సు ఎంతో విశిష్టమైందని, తెలంగాణ రాష్ట్రంలో కేవలం కొన్ని కళాశాలకు మాత్రమే అవకాశం వస్తే కామారెడ్డి జిల్లాలోని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఆర్కే కళాశాలకు రావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఆర్కే కళాశాల సీసీవో జైపాల్ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, కిష్టయ్య, ఆర్కే కళాశాల ఏవో రవికుమార్, ప్రిన్సిపాళ్లు సైదయ్య, నవీ న్, గోవర్ధన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 31న సబ్ జూనియర్ ఖోఖో టోర్నమెంట్

కామారెడ్డి, అక్టోబర్ 27 : నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల ఖోఖో టోర్నమెంట్ ఈ నెల 31వ తేదీన ఎల్లారెడ్డి మండలం గండి మాసానిపేట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి అతికుల్ల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారుల ఇండెక్స్ (వయస్సు, ఎత్తు, బరువు మొత్తం కలిపి) 215 పాయింట్లు మించరాదని తెలిపారు. క్రీడాకారుల వయస్సు 14 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. క్రీడాకారులు ఉదయం తొమ్మిది గంటలకు రిపోర్టు చేయాలని తెలిపారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

భిక్కనూరు/కామారెడ్డి రూరల్, అక్టోబర్ 27: రైతాంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంట సాయం పెట్టుబడి అందజేస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుబంధును నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం దహనం చేశారు. భిక్కనూరు మండలం అంతంపల్లిలో బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కామారెడ్డి మండలం శాబ్దిపూర్‌లో రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు.